క్లుప్తంగా

ఆర్టీసీ జైభీమ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం


బసవల ధనుంజయ్, జిల్లా కార్యదర్శి


జి.ఎస్.భూషన్, టెక్కలి డిపో కార్యదర్శి

టెక్కలి: ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల జై భీమ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బసవల ధనుంజయరావు ఆధ్వర్యంలో టెక్కలి డిపో కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. కార్యదర్శిగా జి.ఎస్.భూషన్, అధ్యక్షునిగా బి.డి.రావ్, చైర్మన్‌గా ఆర్.గణపతిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎల్.త్రినాథరావు, ఉపాధ్యక్షులుగా పి.వి.రావ్, వి.పి.రావ్, జాయింట్ సెక్రటరీగా ఎస్.రామారావు, కోశాధికారిగా ఎస్.ఆర్.కుమార్, సహాయ కార్యదర్శిగా జి.అసిరయ్యతో పాటు వై.కూర్మారావు, వి.కె.దేవ్, ఆర్.పి.రావ్, బి.ఎ.రావ్, డి.ఎర్రయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం డిపో మేనేజర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నియామక పత్రాలను అందజేశారు.

మాజీమంత్రి పరామర్శ


లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ మాతృమూర్తి మజ్జి లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శుక్రవారం మందస మండలంలోని మకరజోల గ్రామంలో మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించారు.

బదిలీ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించండి

ఇచ్ఛాపురం రూరల్: రాష్ట్రంలో ఇటీవల జరిగిన బదిలీ ఉపాధ్యాయులకు ఇప్పటివరకు జీతాలు చెల్లించకపోవడం శోచనీయమని, వెంటనే జీతాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కీలు సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు బదిలీ జరిగి సుమారు నెలరోజులు కావస్తున్నా ఇప్పటి వరకు వారికి పొజిషన్ ఐడీలు కేటాయించలేదని అన్నారు.

మండల కో–ఆప్షన్ సభ్యుడు మృతి


అనాధి దొళాయి (ఫైల్)

కంచిలి: మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు అనాధి దొళాయి (63) అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం స్వగ్రామం కొక్కిలిపుట్టుగ పంచాయతీ నాతపుట్టుగ గ్రామంలో మృతి చెందారు. దొళాయికు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. గతంలో స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగిగా సేవలందించి, రిటైరైన తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి వైఎస్సార్‌సీపీలో బెంతొరియా సామాజికవర్గంలో కీలక నేతగా వ్యవహరించేవారు.

సైబర్ నేరాలపై అవగాహన

టెక్కలి రూరల్: విద్యార్థులు సైబర్ నేరాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని టెక్కలి సీఐ ఎ.విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక బీఎస్‌అండ్‌జేఆర్ కళాశాలలో సంకల్పం కార్యక్రమాన్ని శుక్రవా రం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, నిబంధనలను వివరించారు.

టార్పాలిన్లు పంపిణీ

వజ్రపుకొత్తూరు: మండలంలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్యాలయంలో శుక్రవారం జీడి రైతులకు టార్పాలిన్‌లు పంపిణీ చేశారు. వెలుగు ఏపీఎం జి.ప్రసాదరావు చేతుల మీదుగు రూ. 1600 విలువ చేసే 24 టార్పాలిన్లను పంపిణీ చేశారు. ఎఫ్‌పీఓ బత్తిన హేమ, రైతు మిత్ర ధర్మారావు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై పోరాడుదాం

కవిటి:

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గాలికి వదిలేసిన నేపథ్యంలో ప్రజల తరపున పోరాటం చేయడమే మనందరి లక్ష్యమని జెడ్పీ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ'కార్యక్రమాన్ని కపాసుకుద్ధి పంచాయతీ ముత్యాలపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలు, వాటి ప్రస్తుత అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు హామీలతో కూడిన క్యూఆర్ కోడ్ కరపత్రాలను పంపిణీ చేశారు. మండల పార్టీ నాయకులు కడియాల ప్రకాష్, జల్లు యుగంధర్, కాయ దమయంతి, టి.పార్వతి, పాతిన చంద్రశేఖరం, ఆరంగి శివాజీ, పి.శేఖర్, వై.అశోక్, సీహెచ్ పూర్ణ, పి.జయరావు, కె.భీమసేన్, ధర్మారావు, పి.వెంకటరావు, కె.ధనం, జనార్దన, తోట రామారావు పాల్గొన్నారు.


కవిటి: ముత్యాలపేటలో క్యూఆర్ కోడ్ పత్రాలను పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు తదితరులు

అన్నివర్గాలకు మోసం చేశారు..

వజ్రపుకొత్తూరు: ఎన్నికల్లో తప్పుడు హామీలిచ్చి అన్నివర్గాల ప్రజలను సీఎం చంద్రబాబు మోసం చేశారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దువ్వాడ మధుకేశవరావు అన్నారు. కొత్తపేట, కొమరల్తాడ గ్రామాల్లో సర్పంచ్‌లు అంబటి శ్రీను, చింత రాజు ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని ఇంటింటా నిర్వహించారు. సెల్ ఫోన్‌తో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయించి బాబు చేసిన మోసాలు తెలుసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడు ఇరోతు హేమంత్‌రాజు, యువజన విభాగం జిల్లా కార్యదర్శి దున్న బాలరాజు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కరరావు, కార్యదర్శి గొరకల విశ్వనాథం, సొదాల వెంకన్న, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు జల్లు ఉషారాణి, జి.గున్నమ్మ, సర్పంచ్‌లు చింత హేమారావు, టి.సుశీల, ఎ.గోవిందరావు, మండల రామారావు, జి.వాసు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వజ్రపుకొత్తూరు: కొమరల్తాడలో క్యూఆర్ కోడ్ ద్వారా చంద్రబాబు మోసాలను మహిళలకు వివరిస్తున్న పార్టీ నేతలు

ప్రజల్ని మోసం చేయడంలో గ్యారెంటీ

కంచిలి: నమ్మిన ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు గ్యారెంటీగా ఉంటారని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షిలు ఆరోపించారు. బెల్లుపడ పంచాయతీలో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ'కార్యక్రమాన్ని మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు నేతృత్వంలో కూటమి పాలనలో సూపర్‌సిక్స్ హామీలు ఎగ్గొట్టిన వైనాన్ని వివరించారు. చంద్రబాబు మోసాలతోకూడిన క్యూఆర్ కోడ్ పత్రాలను పంపిణీ చేశారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్లు దుర్గాసి ధర్మారావు, గుమ్మడి రామదాసు, జేసీ ఎస్ కన్వీనర్ కొణపల సురేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తలగాన తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి మద్దు వెంకటరావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు మద్దు అభియాదవ్, ప్రధాన కార్యదర్శి కొరికాన వెంకటరావు పాల్గొన్నారు.


కంచిలి: బెల్లుపడలో క్యూఆర్ కోడ్ పత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

చంద్రబాబును నిలదీయండి


సంతబొమ్మాళి: ఆకాశలక్కవరంలో చంద్రబాబు మోసాలను వివరిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వసంతరెడ్డి తదిరులు

సంతబొమ్మాళి: ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసగించిన చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఆకాశలక్కవరం, హనుమంతునాయుడుపేట, యామలపేట పంచాయతీల్లో బాబు ష్యూరిటీ–సం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండని అడిగితే ప్రతిపక్ష పార్టీ నాయకులపై కక్షసాధింపు చర్యలకు ప్రభుత్వం పూనుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బెదిరింపులకు, తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల తరపున పోరాటం సాగిస్తామని అన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు పి.వసంతరెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు బి.మోహన్‌రెడ్డి, నాయకులు సుగు రామిరెడ్డి, మార్పు నాగభూషణరావు, రెయ్య రామిరెడ్డి, సుగ్గు ఎండయ్యరెడ్డి, పాల మహేష్‌రెడ్డి, ధనుంజయ, ఈశ్వర్‌రెడ్డి, బుసకల సీతారాం తదితరులు పాల్గొన్నారు.

నమ్మించి..వంచించారు!


టెక్కలి: ఊడికలపాడులో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

టెక్కలి: ఎన్నికల సమయంలో లేనిపోని హామీలిచ్చి ..అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను వంచించిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. 'బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని జోరువానలో కూడా పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించి చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించారు. అదే సమయంలో గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. సూపర్ సిక్స్ హామీలు ఎప్పుడిస్తారని వైఎస్సార్‌సీపీ కోటబొమ్మాళి మండల అధ్యక్షుడు ఎస్.హేమసుందర్‌రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెపు రామారావు డిమాండ్ చేశారు. కోటబొమ్మాళి మండలం ఊడికలపాడు, శ్రీపురం, తర్లిపేట, చలమయ్యపేట, కన్నేవలస తదితర పంచాయతీల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకట్రావు, నాయకులు రోణంకి ఉమామల్లయ్య, నూక సత్యరాజ్, ఎస్.అప్పలస్వామి, బి.అప్పన్న, ఎస్.జనార్దన్‌రెడ్డి, కె.గణపతిరావు, ఎన్.గున్నయ్య, సింగుపురం వినోద్, జి.సోమేశ్వరరావు, శివారెడ్డి, పి.మురళీమోహన్, టి.రమణారావు, సూర్యనారాయణ, ఎం.శాంతారావు, భానుచంద్రరావు, కె.కృష్ణమూర్తి, జి.డిల్లేశ్వరరావు, తులసీరావు, కె.సహదేవ్, కె.అంకయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు మోసాలను గుర్తించండి


నందిగాం: పెద్దబాణాపురంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

నందిగాం: అధికారం కోసం చంద్రబాబు అబద్ధాలు చెప్పి ప్రజలకు మోసం చేశాడని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి యర్ర చక్రవర్తి అన్నారు. పెద్దబాణాపురం, ఆనందపురం, మెండ్రాయివలస, నర్సిపురం పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ'కార్యక్రమం నిర్వహించారు. నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చెప్పిన హామీలు, అవి నెరవేర్చకుండా చేసిన మోసాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి మేలు చేస్తే చంద్రబాబు మోసం చేశాడని గుర్తు చేశారు. మహిళలు, నిరుద్యోగులు, రైతులకు ఏ పథకం అమలు చేయకుండా కాలయాపన చేస్తూ మోసం చేస్తున్న తీరును ప్రజలు గమనించాలన్నారు. కార్యక్రమంలో రోణంకి బాబూరావు, రోణంకి ధర్మారావు, పోలాకి మోహనరావు, కణితి గిరి, పైల కరుణాకర్, పైల ధర్మారావు, పొట్నూరు జోగారావు, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాద్రోహి చంద్రబాబు


మందస: గౌడగురంటిలో ప్రజలకు చంద్రబాబు మోసాలతో కూడిన క్యూఆర్ కోడ్ పత్రాలను అందజేస్తున్న నాయకులు

మందస: ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ప్రజలను చంద్రబాబు మోసం చేశారని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. కుంటికోట, తాళ్లగురంటి పంచాయతీ గౌడగురంటి, బసవ సాయి గ్రామాల్లో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ'కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు. అధికార వ్యామోహంతో సూపర్‌సిక్స్‌తో పాటు 143 హామీలిచ్చి అధికారం చేపట్టిన తరువాత వాటిని అమలు చేయకుండా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారన్నారు. తల్లికి వందనం నిధులు చాలామంది పిల్లలకు పడలేదని, 50 సంవత్సరాలకే పింఛన్ ఇంకా అమలు చేయాలేదని, ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెల రూ. 1500 ఇవ్వలేదని ప్రజలకు గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, మండల పార్టీ అధ్యక్షులు దల్లి జానికీరావు, గ్రామ సర్పంచ్ దుంపల వైకుంఠరావు, మాజీ సర్పంచ్ దుంపల లింగరాజు, పార్టీ నాయుకు లు చింతాడ గణపతి, జిల్లా పార్టీ కార్యదర్శి అగ్గున సూర్యారావు, బత్తిన లక్ష్మణ్, సిందిరి జగన్, శానపతి కిషోర్, కంచి బెహర, తనగాన వెంకటరావు, గిన్ని తిరుపతి రెడ్డి, తనగాన హరికృష్ణ, మద్దిల రామారావు, శనాపతి దివ్య, దువ్వు జగదీష్, డొక్కరి పాపారావు, తనగాన వెంకటరావు, గౌడగురంటి గ్రామ సర్పంచ్ సవర జోగి, ఎంపీటీసీ సభ్యుడు నల్ల లోకనాథం చౌదరి, అగ్గున సూర్యారావు, సర్పంచ్ సవర బాబూరావు, సురేష్ పాణిగ్రాహి, గున్నరమణ, సీరా లోకనాథం, జోగేంద్ర, భాస్కరావు, సదానంద్, రామ్‌బెహరా, అక్షయి, ఎస్‌దుర్గా పాల్గొన్నారు.

రైతుకు భరోసా ఏదీ?


పలాస: చంద్రబాబు మోసాలను క్యూఆర్ కోడ్ ద్వారా చూపిస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు

పలాస: కూటమి ప్రభుత్వ హయంలో తమకు భరోసా లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సున్నాదేవి గ్రామంలో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ 'రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ మోసాలను వివరించారు. కనీసం ఎరువులు కూడా సరఫరా చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉండటాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పైల చిట్టిబాబు, జిల్లా నాయకులు ఉంగ సాయి క్రిష్ణ, మచ్చ ధనరాజు, బత్తిన హేమేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు దువ్వాడ రవి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోసం చంద్రబాబు నైజం


వజ్రపుకొత్తూరు రూరల్: బైపల్లిలో క్యూ ఆర్ కోడ్‌ను చూపిస్తున్న నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసే నైజం చంద్రబాబుది అని వైఎస్సార్‌సీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. బైపల్లి గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షులు తిర్రి రాజారావు ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఎన్నికల హామీల క్యూ ఆర్ కోడ్‌తో ప్రజలకు కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను వివరించారు. నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు లండ రామలింగం, మద్దు పరమేశ్వరి, డొంక ఉష, అమర ఝాన్సీ, దుర్యోధన, డొంక విద్యాసాగర్, దున్న రమేష్, బత్తిని లక్ష్మీనారాయణ, జోగి అప్పారావు, గూడ ఈశ్వరరావు,సైని కేశవరావు,డొంక జయరాం ఉన్నారు.

ప్రజలకు వెన్నుపోటు..


కాశీబుగ్గ: 16వ వార్డు కార్యక్రమంలో నాయకులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 4, 16వ వార్డుల పరిధి జయరామచంద్రపురం, పెంటిపద్ర గ్రామాల్లో కార్యక్రమం జరిగింది. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడవడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వెన్నతోపెట్టిన విద్యని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు శిష్టు గోపీ, మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, బోర బుజ్జి, 16వ వార్డు ఇన్‌చార్జి మార్పు యుగంధర్, కౌన్సిలర్‌లు గుజ్జు జోగారావు, శంకర్ పండా, బడగల బల్లయ్య, సవర సోమేశ్వరరావు, నాయకులు తూముల శ్రీనివాసరావు, పి.వి.సతీష్, పోతనపల్లి హరిప్రసాద్, మార్పు రాము, సనపల సింహాచలం, బెల్లాల శ్రీనివాసరావు, దున్న సత్యం, కర్రి మాధవరావు, బమ్మిడి సంతోష్ కుమార్, బిరాటి వల్లభారావు, బోనెల రవి, రంది రాజారావు, కిక్కర ఆదినారాయణ, డిక్కల రాంబాబు, వాసు, కూర్మపు డిల్లీ, కూర్మపు రవి, పిలక ప్రకాష్, పిలక శ్రీను, నంద, అబ్దుల్లా, మట్ట శివ, ఉల్లాష రమేష్, భరద్వాజ్, దినేష్, జానకీరావు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధికి రుణాలు వినియోగించాలి



మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్ సింగ్

ఇచ్ఛాపురం రూరల్: మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను తమ ఆర్థికాభివృద్ధికి వినియోగించుకోవాలని ఎస్‌బీఐ జిల్లా రీజనల్ మేనేజర్ ఉదయ్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల మహిళా సమాఖ్య భవనంలో బ్యాంక్, సెర్ప్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బ్యాంకులకు వచ్చిన స్వయం శక్తి సంఘాలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, రుణాలు చెల్లించిన వెంటనే కొత్త రుణాలు అందించేందుకు బ్యాంకు సిబ్బంది సమాయత్తంగా ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాల లావాదేవీలు, బ్యాంక్ ఖాతా పుస్తకాలు ప్రింటింగ్, పొదుపు వంటి కార్యకలాపాలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని వీవోఏలకు సూచించారు. సమావేశంలో ఏపీఎం ఎస్.ప్రసాదరావు, ఇచ్ఛాపురం ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ సాహూ, ఎఫ్.నాగరాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

శ్రావణ శోభ..

శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అలాగే ఇళ్లలో కూడా లక్ష్మీదేవికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

–సాక్షి నెట్‌వర్క్


టెక్కలి తెలుగు బ్రాహ్మణవీధిలోని అష్టలక్ష్మి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


ఇచ్ఛాపురం: ప్రత్యేక అలంకరణలో స్వేచ్ఛావతి అమ్మవారు


కవిటి: బెజ్జిపుట్టుగలో సామూహిక కుంకుమార్చనల్లో మహిళలు


నందిగాం: గాజుల అలంకరణలో అమ్మవారు

సంక్షిప్తంగా...

బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లక్ష్మి


మురపాల లక్ష్మి

కంచిలి: బెల్లుపడ గ్రామానికి చెందిన మురపాల లక్ష్మి జాతీయ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ఆమె శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్ ఉత్తర్వులు జారీ చేసినట్టు పేర్కొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం

సోంపేట: కొర్లాం పంచాయతీ గొనకపాడు ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేశారని వక్తలు కొనియాడారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.కృష్ణారావు ఆధ్వర్యంలో ఇక్కడ పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను దుశ్శాలువలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. జాగృతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రాంబుడ్డి గణపతి, ఎస్ఎంసీ చైర్మన్ లక్ష్మి పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ సమస్యలు పరిష్కరించాలని వినతి

కంచిలి: సోంపేట రైల్వేస్టేషన్‌లో నెలకున్న సమస్యలు పరిష్కరించాచాలని కంచమ్మతల్లి ఆటో యూనియన్ సభ్యులు, రైల్వేస్టేషన్ కన్సల్టింగ్ కమిటీ సభ్యులతో కలిసి స్టేషన్ మేనేజర్ రాజేంద్ర పట్నాయక్‌ను శుక్రవారం కలిసి విన్నవించారు. సమస్యలుతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా నిలిచిపోయిన ట్రైన్, కోచ్ ఇండికేషన్ బోర్డు పనులు సత్వరమే పూర్తి చేయాలని, శిథిలావస్థకు చేరుకున్న ప్రయాణికుల ఫుట్‌బ్రిడ్జి స్థానంలో కొత్తదాన్ని నిర్మాణానికి ఉన్నతాధికారులకు స్టేషన్ నుంచి నివేదిక పంపాల్సిందిగా కోరారు.

విప్లవ జోహార్ల నడుమ చినపిల్లమ్మ అంత్యక్రియలు

వజ్రపుకొత్తూరు రూరల్: బాతుపురం గ్రామానికి చెందిన మావోయిస్ట్ నేత, కేంద్ర కమిటీ సభ్యులు మోట్టూరు జోగారావు అలియాస్ టెక్ శంకర్ మాతృమూర్తి చినపిల్లమ్మ అంత్యక్రియలు శుక్రవారం విప్లవ జోహర్ల నడుమ నిర్వహించారు. ఈమె అనారోగ్యంతో గురువారం సాయంత్రం కన్నుమూయగా.. కుటుంబ సభ్యులు, బంధువులు చినపిల్లమ్మ అంత్యక్రియలను స్వగ్రామంలో జరిపారు. ప్రజా సంఘాలు, వామపక్షాల నాయకులు పాల్గొని విప్లవ జెండాను మృతదేహంపై కప్పి విప్లవ పాటలు, జోహర్లతో ఊరేగింపుగా వెళ్లి అంత్యక్రియలు చేపట్టారు.

డీఎస్పీ బాధ్యతల స్వీకరణ


లక్ష్మణరావు

టెక్కలి: టెక్కలి డీఎస్పీగా డి.లక్ష్మణరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్టణం క్రైమ్ బ్రాంచ్ ఏసీపీగా పనిచేస్తూ బదిలీల్లో భాగంగా టెక్కలి డీఎస్పీగా విధుల్లోకి చేరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు.

ఎస్పీ గ్రీవెన్స్‌కు నాలుగు వినతులు

కాశీబుగ్గ: కాశీబుగ్గ పోలీసు డివిజన్ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఎస్పీ గ్రీవెన్సుసెల్‌కు నాలుగు వినతులే వచ్చాయి. జిల్లా ఎస్పీ కె.వు.హేశ్వరరెడ్డి కాశీబుగ్గ పోలీసు డివిజన్ కేంద్రంలో నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్ ఫిర్యాదుదారులు లేక వెలవెలబోయింది.

ఉరసం నివాళి



ప్రముఖ సామాజికోద్యమ కవి, కళాకారుడు, నటుడు సుబ్బారావు పాణిగ్రాహి సహధర్మచారిని సురేఖా పాణిగ్రాహి మరణం పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. బొడ్డపాడు అమరవీరుల వేదిక వద్ద ఉద్దానం రచయితల సంఘం ప్రతినిధులు శుక్రవారం నివాళులర్పించారు. ఉరసం అధ్యక్షుడు కుత్తుం వినోద్, డాక్టరు కుమార్‌నాయక్, రచయత నిశితాసి, మామిడి గణపతి తదితరులు సంతాపం తెలియజేసిన వారిలో ఉన్నారు.

–పలాస

న్యాయవాదుల నిరసన



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇచ్ఛాపురం కోర్టు ఆవరణలో న్యాయవాదులు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. న్యాయవాదుల కోసం రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని, కోర్టులకు నూతన భవనాలు నిర్మించాలన్నారు. బార్ అసోసియేషన్ రాష్ర కార్యవర్గ సభ్యులు నాగరాజుపాత్రో, న్యాయవాదులు కామేష్, ఎం.రాంబాబు, ఎ.బైరాగి, కె.ప్రసాద్, సీతయ్య, బి.వేణుగోపాల్, ఎస్.వి.ఎస్.రంగారావు పాల్గొన్నారు.

–ఇచ్ఛాపురం టౌన్

మంచినీటి సౌకర్యం



పాఠశాలల్లో మంచినీటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఎంపీపీ కడియాల పద్మ, వైఎస్సార్‌సీపీ నాయకుడు ప్రకాష్‌లు అన్నారు. ముత్యాలపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ నిధుల రూ.1.50 లక్షలతో ఏర్పాటు చేసిన విద్యుత్ మోటారు బోరును జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ కాయ దమయంతి, ఉపసర్పంచ్ పాతిన చంద్రశేఖరం, ఎంపీటీసీ సభ్యురాలు టి.పార్వతి, పాఠశాల కమిటీ చైర్మన్ అమ్మటి ధర్మరాజు పాల్గొన్నారు.

– కవిటి